క్లుప్తంగా

బావాయిపాలెంలో పోలీస్ కవాతు



బావాయిపాలెంలో పోలీస్ కవాతు నిర్వహిస్తున్న సాయుధ దళాలు, పోలీసులు

నిడమర్రు: గ్రామాల్లో ఓటర్లు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు భరోసా కల్పించేందుకు బావాయిపాలెం, క్రొవ్విడి, చానమిల్లి, సిద్దాపురంలో బుధవారం రాత్రి సీఐ సుభాష్ ఆధ్వర్యంలో సాయుధ దళాలతో పోలీసు కవాతు నిర్వహించారు. ఎస్సై శ్రీనువాస్ మాట్లాడుతూ ఓటర్లు నచ్చిన పార్టీకి ఓటు వేసుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు



భీమడోలులో రహదారి మరమ్మతు పనులకు భూమి పూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

భీమడోలు: రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టిందని భీమడోలు జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ అన్నారు. భీమడోలు జంక్షన్ నుంచి రైల్వే గేటు వరకు గల రహదారి మరమ్మతుల కోసం రూ.10లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. బుధవారం భీమడోలు జంక్షన్‌లో రోడ్డు మరమ్మతు పనులకు జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, సర్పంచ్ పాము సునీతామాన్‌సింగ్ భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, నాయకులు రామిశెట్టి శ్రీనివాసరావు, పున్నం గోపి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం



సరిపల్లెలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గణపవరం: సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని గడగడపనూ తట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ప్రజలంతా అండగా నిలవాలని మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు చనుమూరి లక్ష్మీదుర్గ, వైఎస్సార్ సీపీ నాయకులు ప్రజలను కోరారు. బుధవారం గ్రామంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరుతూ పార్టీ గ్రామనాయకులు ఇంటింటా తిరిగి ప్రచారం చేసి పథకాల బ్రోచర్‌ను అందచేశారు. జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ తెనాలి సునీల్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దగ్గు నాగేంద్ర, పార్టీ నాయకులు చనుమూరి శివ, పుప్పాల సాయి, శెట్టి రాజా పాల్గొన్నారు.

కైకరంలో ప్రచారం

ఉంగుటూరు: రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి ఘన విజయం అందించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం గ్రామాల్లో విస్తృత ప్రచారం చేశారు. కైకరం కొత్తూరు ఒకటవ వార్డు ఏరియాలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కైకరంలోని నాయకులు కొరిపల్లి శ్రీను, మట్టా మురళి, నక్క శ్రీను, గంజి ప్రభాకరరావు, చిన్నం అనిల్‌కుమార్, పేడ్ద అప్పన్న, పంతులు వెంకన్న, సానం సత్తిబాబు, లక్ష్మణరావు, రంది భాస్కర్, మట్టమ శివ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

భీమడోలు: చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని భీమడోలు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి కేవీ విజయలక్ష్మీ అన్నారు. గుండుగొలను అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా గ్రామ పంచాయతీ స్థాయిలో గర్భిణులు, బాలింతలు, కిషోర్ బాలికలకు అవగాహన సదస్సును నిర్వహించారు. సూపర్‌వైజర్ కె.కవిత అధ్యక్షత వహించారు. చిరుధాన్యాలతో తయారీ చేసిన ఆహార పదార్థాలతో పాటు చిరుధాన్యాలను ప్రదర్శించారు. అంగన్‌వాడీ టీచర్లు బోడ రాజమణి, విజయ, అన్నమ్మ, పద్మ, ఈశ్వరీ పాల్గొన్నారు.

శివాలయంలో పూజలు

భీమడోలు: పోలసానిపల్లిలో స్వయంభువుగా వెలిసిన పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం వైఎస్సార్ సీపీ నేతలు పూజలు చేసారు. పార్టీ మండల బాధ్యులు పుప్పాల కార్తీక్, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్ ఆలయంలో వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని కోరుతూ పూజలు చేసారు. ఎంపీటీసీ అంబటి దేవి నాగేంద్ర ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యుడు తుమ్మగుంట రంగ, మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షుడు మద్దుల రాజా, మాజీ సర్పంచ్ చిలపర్తి రామారాయుడు, చెరుకూరి మధు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు పథకాలు దోహదం

- ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ
- రూ.7.90 కోట్ల చేయూత చెక్కుల పంపిణీ



పెదపాడు: కలపర్రులో మహిళలకు చేయూత చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ



ఏలూరు రూరల్ : మాదేపల్లిలో లబ్ధిదారులకు ఇళ్ల స్థల పట్టాలు అందిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదపాడు: డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. పెదపాడు మండలంలోని కలపర్రులో బుధవారం జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. రూ.22.25 లక్షల వ్యయంతో ప్రాథమిక పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.23.94 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆర్‌బీకే భవనాన్ని ప్రారంభించారు. అనంతరం వైఎస్సార్ చేయూత కార్యక్రమంలో 4,218 మంది అక్కాచెల్లెమ్మలకు రూ.7,90,87,500 చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అక్కచెల్లెమ్మలకు రిజిస్టర్ పట్టాలను అందించేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కార్యాచరణ రూపొందిస్తే చంద్రబాబు కోర్టులో కేసు వేసి స్టే తీసుకువచ్చారని అందుకే అప్పుడు డీ పట్టాలు ఇచ్చి స్థలాలు ఇచ్చామన్నారు. ఇప్పుడు రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. మరలా సంక్షేమ పథకాలు అమలు కావాలంటే రానున్న ఎన్నికలలో ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, సర్పంచ్ వత్రపు విష్ణుతులసి పాల్గొన్నారు.

చల్లచింతలపూడి ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యత

దెందులూరు: చల్లచింతలపూడి గ్రామాభివృద్ధితో పాటు దశాబ్దాలుగా ఆధ్యాత్మిక విశిష్టత గల మేధా దక్షిణామూర్తి శివాలయం అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తామని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. మేధాదక్షిణామూర్తి శివాలయం ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చల్లచింతలపూడిలో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేసినట్టు తెలిపారు. సర్పంచ్ బైగాని వెంకటేశ్వరమ్మ శ్రీమన్నారాయణ, ఎంపీటీసీ సింహాద్రి పద్మావతి శ్రీమన్నారాయణ, వేమన నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డినానికి అపూర్వ స్వాగతం, ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పెరుగ్గూడెం సర్పంచ్ యలమర్తి రేవతి రామకృష్ణ, సీతంపేట సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), ఎంపీటీసీ యలమర్తి బాపూజీ, చల్లచింతలపూడి వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

ఏలూరు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ప్రజలను కోరారు. బుధవారం ఏలూరు రూరల్ మండల మాదేపల్లి, శ్రీపర్రు జగనన్నకాలనీల్లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 30 లక్షల మంది పేదల సొంతింటి కల సాకారం చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. మల్కాపురంలో మల్టీపర్పస్ కమ్యూనిటీహాలును ఆయన ప్రారంభించారు. మాదేపల్లి, శ్రీపర్రు జగనన్నకాలనీ సుమారు 2,500 మంది లబ్ధిదారులకు స్థల రిజిస్ట్రేషన్ పట్టాలను అందజేశారు. రూ.20 కోట్లతో అభివృద్ధి చేసి కైకులూరు రోడ్డుపై నిర్మించిన వంతెన ప్రారంభించారు. కలకుర్రులో మండల పరిషత్ నిధులతో నిర్మించిన జంబో షెడ్డు ప్రారంభించారు. కార్యక్రమంలో వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్ కుమార్, ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు, జెడ్పీటీసీ మండల సరస్వతి, సర్పంచ్‌లు పత్యాల సునీత, శ్రీరామ్‌ప్రభుదేవ్, బలే నాగప్రసాద్, సైదు భాగ్యలక్ష్మి, తేరా ఆనంద్, మండల కొండలరావు, బొల్లి ముంత రామ్మోహనరావు, నరహరిశెట్టి రాధాకృష్ణ, మోరు రామరాజు, ఊదరగొండి చంద్రమౌళి, సైదు వజ్రం, తూతూ నిరంజన్, గుర్రం సుబ్బారావు, తిరుపతిస్వామి పాల్గొన్నారు.

గ్రామ రూపురేఖలు మార్చిన ఘనత వైఎస్సార్ సీపీదే

పెదవేగి : గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామ రూపు రేఖలు మార్చిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం అమ్మపాలెంలో బుధవారం పలు అభివృద్ధి పనులను అబ్బయ్యచౌదరి ప్రారంభించారు. గ్రామంలో మన బడి నాడు–నేడు ఫేజ్–2 కింద రూ 44.08 లక్షల వ్యయంతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ డ్రెయిన్లను, రూ.30.35 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అమ్మపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని అంజలీపురంలో రూ 19.78 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 20.28 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను అబ్బయ్యచౌదరి ప్రారంభించారు. అనంతరం అమ్మపాలెం గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అమ్మపాలెం నుంచి భారీ మోటారు సైకిల్‌లతో ర్యాలీగా పెదకడిమి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానికులు ఘనస్వాగతం పలికారు. బీసీ ఏరియాలో రూ 5 లక్షలతో నిర్మించిన వంట షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అమ్మపాలెం సర్పంచ్ దేవరపల్లి యేసుమరియమ్మ, ఎంపీటీసీ యర్రా అనురాధ, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రైతులకు విజ్ఞాన, శిక్షణ కేంద్రాలుగా ఆర్బీకేలు

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- నిడమర్రు, ఉంగుటూరు మండలాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం



నారాయణపురంలో రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



నిడమర్రులో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

నిడమర్రు: గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలు రైతులకు విజ్ఞాన, శిక్షణ కేంద్రాలుగా అండగా ఉంటాయని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. నిడమర్రులో రూ.23.94 లక్షల అంచాన వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం నూతన భవనాన్ని బుధవారం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ప్రారంభించి మాట్లాడారు. వ్యవసాయ సబంధిత సేవలన్నిటినీ గ్రామాల్లోనే అందించే లక్ష్యంతో ఈ కేంద్రాలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. నియోజకవర్గంలో రూ.16.28 కోట్ల నిధులతో 62 గ్రామాల్లో వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలకు శాశ్వత భవనాల ఏర్పాటు కొనసాగుతుందన్నారు. అనంతరం గడప గడప నిధులతో చేసిన గ్రామస్మశాన వాటిక అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, సర్పంచ్ పొట్నూరి ఉమా, మండల ఆర్‌బీకే చైర్మన్ పోలిశెట్టి రమేష్, వైస్ సర్పంచ్ పోలిశెట్టి మురళి, ఎంపీటీసీ దూసనపూడి సత్యనారాయణ, పార్టీ అధ్యక్షులు గుడిసే జాన్‌బాబు, పేరిచర్ల రాంబాబు, కన్నాజి బాలాజీ, మండా పోలయ్య, నడిమింటి వెంకటేష్, అంబళ్ల సంజీవరావు, పతివాడ శ్రీను,వగ్వాల రాధాకృష్ణ, అంబళ్ల శ్రీను తదితరులున్నారు

7 గ్రామాల్లో ప్రారంభోత్సవాల సందడి

ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో సచివాలయ, వెల్‌నెస్ సెంటరు, మంచినీటి పదకాలను ఎమ్మెల్యే వాసుబాబు ప్రారంభించారు. రాచూరులో రూ.47 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయాన్ని, రూ.23 లక్షల వ్యయంతో నిర్మించిన ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే వాసుబాబు బుధవారం ప్రారంభించారు. నారాయణపురంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన మంచినీటి పథకాన్ని ఆయన ప్రారంభించారు. గొల్లగూడెంలో రూ.47లక్షలు వ్యయంతో నిర్మించిన సచివాయల భవనాన్ని, రూ.23 లక్షల వ్యయంతో నిర్మించిన ఆర్‌బీకే సెంటరు భవనాన్ని వాసుబాబు ప్రారంభించారు. బొమ్మిడిలో రూ.1.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బాదంపూడి–బొమ్మిడి రహదారి పనులను వాసుబాబు ప్రారంభించారు. వెల్లమిల్లిలో రూ.32 లక్షల వ్యయంతో నిర్మించిన నాడు–నేడు పాఠశాల భవనాన్ని, చిన్న వెల్లమిల్లిలో రూ.50 లక్షలు వ్యయంతో నిర్మించిన జలజీవన మిషన్ పథకాన్ని వాసుబాబు ప్రారంభించారు. చింతాయిగూడెంలో నాడు–నేడులో నిర్మించిన పాఠశాల భవనాన్ని దాని ముందు నెలకొల్పిన గాంధీ, వివేకనందుని విగ్రహాలను వాసుబాబు ప్రారంభించారు. ఆయన వెంట జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి, ఎంపీడీవో శర్మ, పంచాయతీరాజ్ డీఈ ఉప్పలపాటి శ్రీను, మండల పార్టీ అధ్యక్షుడు మరడ మంగరావు, నారాయణపురం సొసైటీ అధ్యక్షుడు యెలిశెట్టి పాపారావు బాబ్జి, సచివాలయాల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, నాయకులు అడపా శ్రీను, బళ్ల త్రిమూర్తులు, కొరిపల్లి శ్రీను పాల్గొన్నారు. రాచూరులో రామిరెడ్డి వెంకటరెడ్డి, నారాయణపురంలో మతకుమిల్లి శ్రీధర్, ఎంపీటీసీ బందారు నాగరాజు, గొల్లగూడెంలో దాసరి సత్యనారాయణ, మలకలపల్లి నాగు, బొమ్మిడిలో వైస్ ఎంపీపీ విద్యారాణి, సర్పంచి రాధారాణి (పెద్దింట్లు), వెల్లమిల్లిలో సర్పంచి రాజా, ఉపసర్పంచి నాగు, సొసైటీ అధ్యక్షుడు మల్లారెడ్డి శేషగిరిరావు పాల్గొన్నారు. గొల్లగూడెం, రాచూరు, వెల్లమిల్లిలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

భారీ బైక్ ర్యాలీకి సర్వం సిద్ధం

గణపవరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మద్దతుగా, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించనున్న భారీ మోటార్‌సైకిల్ ర్యాలీకి సర్వం సిద్ధమైంది. గణపవర మండలం మొయ్యేరులో గురువారం ఉదయం 8.30 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుంది, ర్యాలీలో భారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొనేలా పార్టీ ముఖ్య నేతలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. గణపవరం, నిడమర్రు, ఉంగుటూరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో మోటార్ సైకిళ్లతో ప్రదర్శనలో పాల్గొనేలా ఏర్పాట్లు చేశారు. గణపవరం మండలం మొయ్యేరు నుంచి పిప్పర, గోపవరం, అర్ధవరం, గణపవరం, బువ్వనపల్లి, నిడమర్రు, రాచూరు, నారాయణపురం చేబ్రోలు మీదుగా గొల్లగూడెం వరకూ ఈ ర్యాలీ నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు స్వయంగా మోటార్ సైకిల్ నడుపుతూ ప్రదర్శనలో పాల్గొంటారు.

టీడీపీ సాధికార మిత్ర సాయికృష్ణపై కేసు నమోదు

దెందులూరు: మలకచర్లలో తెలుగుదేశం పార్టీ సాధికార మిత్రగా పనిచేస్తున్న గొట్టాపు సాయికృష్ణపై దెందులూరు ఎస్సై కే.స్వామి కేసు నమోదు చేశారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రామారావుగూడెం పంచాయతీ మలకచర్ల గ్రామానికి చెందిన చోడవరపు వెంకటలక్ష్మికి చెందిన రూ. 2.90 లక్షల బ్యాంకు నుంచి డ్రా చేయడంతో బాధితురాలు ఫిర్యాదు చేశారని, పోలీస్ డిపార్ట్‌మెంట్ లేఖ సైతం పోర్జరీ వంటి అంశాలను మలకచర్ల వైఎస్సార్ సీపీ నేతలు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వీటిపై పెదవేగి సీఐ కే.శ్రీనివాసరావు పర్యవేక్షణలో తాను దర్యాప్తు చేస్తున్నానని అన్నారు.

సాధికారమిత్ర తీరుపై వైఎస్సార్ సీపీ నేతల ఆగ్రహం

మలకచర్ల గ్రామానికి చెందిన టీడీపీ సాధికారమిత్ర గొట్టాపు సాయికృష్ణ బీసీ కులాన్ని కించపరచడం పట్ల వైఎస్సార్ సీపీ నేతలు పర్వతనేని వెంకట కనకరాజు, పర్వతనేని నరేంద్ర, పోతునూరు బాబ్జి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర పోలీస్ శాఖ లెటర్ ప్యాడ్‌లో మలకచర్ల వైఎస్సార్ సీపీ నేతలకు దెందులూరు ఎస్సై రూ. 50 వేలు జరిమానా విధించినట్లు రాయటమే కాకుండా బీసీ కులాన్ని కించపర్చడాన్ని సహించబోమన్నారు. ఈ రెండు విషయాలను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు.

ఎన్నికల నిబంధనలపై అవగాహన అవసరం

పెదపాడు : ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది ఎన్నికల ప్రక్రియపై, నిబంధనలపై సిబ్బంది పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బీ లావణ్యవేణి తెలిపారు. ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బందికి పెదపాడు మండలంలోని వట్లూరులో గల సిద్ధార్థ విద్యాలయ, ఆదిత్య కళాశాలల్లో దెందులూరు నియోజకవర్గానికి చెందిన పెదపాడు, పెదవేగి, దెందులూరు, ఏలూరు రూరల్ మండలాలకు చెందిన ఎన్నికల సిబ్బందికి పోలింగ్, కౌంటింగ్ విధులకు హాజరయ్యే సిబ్బందికి బుధవారం శిక్షణ అందించారు. తహసీల్దార్లు వీ జితేంద్ర, భావనారాయణ, సూర్యప్రభ, సబ్బితి నర్సింహమూర్తి డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సురక్షిత నీరు

పెదవేగి : ప్రతి ఇంటికీ సురక్షిత నీరు కుళాయి ద్వారా అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని జాతీయ జల జీవన్ మిషన్ అధికారులు బాలమణి, ప్రకాష్‌చంద్ర అన్నారు. బుధవారం పెదవేగి మండలం వంగూరు పంచాయతీ పరిధిలోని గోగినేపల్లిలో స్థానిక సర్పంచ్ చీలి రూతు ఆధ్వర్యంలో కేంద్ర జల జీవన్ మిషన్ బృందం, స్థానిక అధికారులతో సమావేశం నిర్వహించారు. వంగూరు, గోగినేపల్లి గ్రామాల నీరు, పారిశుద్ధ్య కమిటీతో సమావేశమై పలు అంశాలు చర్చించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎన్‌వీవీ సత్యనారాయణ, డీఈఈ సీహెచ్ రమేష్, ఏఈ శ్రీకాంత్, జిల్లా కోఆర్డినేటర్ ఎస్ శ్రీనివాసరావు, ఈఓఆర్డీ బి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి వి భవాని, జిల్లా ల్యాబ్ టెస్టింగ్ కన్సల్టెంట్ పట్టాభి, జేజేఎంలు ఎ శ్రీనివాసరావు, ఎండీ నవాజ్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలి

ఉంగుటూరు: ఎన్నికల సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని ఉంగుటూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఏలూరు ఆర్డీవో ఖాజావల్లీ అన్నారు. బుధవారం నారాయణపురం హైస్కూల్లో ఎన్నికల సిబ్బందికి శిక్షణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్డీవో సిబ్బందికి పలు సూచనలు చేశారు. తొలుత తహసీల్దారు కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని రాజకీయ నాయకులతో ఆర్డీవో సమావేశం నిర్వహించారు. తహసీల్దారు వెంకటశివయ్య, మాస్టర్ ట్రైనర్లు 11 మంది పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన



సత్యవోలు–వడ్డిగూడెం రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీ

పెదపాడు: ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి చొరవతో మండలంలోని అన్ని రహదారులు అభివృద్ధి చేస్తున్నట్లు జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. మండలంలోని సత్యవోలు–వడ్డిగూడెం గ్రామ రహదారి నిర్మాణానికి జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ శంకుస్థాపన చేశారు. పీఎంజీఎస్‌వై నిధులు రూ.4,33,60,000 అంచనా వ్యయంతో సత్యవోలు నుంచి రూ.5.9 కిలోమీటర్లు మేర 12 అడుగుల వెడల్పుతో రహదారి నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. మూడు నెలల్లో రహదారి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టరుకు సూచించారు. ఈకార్యక్రమంలో దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, మండల సచివాలయాల కన్వీనర్ అక్కినేని గోపి, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ ఉపసర్పంచ్ పెంకి శ్రీనివాసరావు, సర్పంచ్ రంభ ఉమామహేశ్వరి, ముంగర రమేష్ పాల్గొన్నారు.

డిజిటల్ విద్యను అందుపుచ్చుకోవాలి



గుండుగొలనులో ట్యాబ్ వినియోగంపై విద్యార్థిని అవగాహనను పరిశీలిస్తున్న ఏపీసీ సోమశేఖర్

భీమడోలు: విద్యార్థులు డిజిటల్ విద్యను అందిపుచ్చుకోనేలా ఉపాధ్యాయులు తర్ఫీదు ఇవ్వాలని జిల్లా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎం.సోమశేఖర్ అన్నారు. గుండుగొలను జెడ్పీ ఉన్నత పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించారు. పాఠశాలలోని నాడు– నేడు పనులను ఆయన పరిశీలించారు. విద్యార్థులు ట్యాబులు, ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ఫ్యానల్స్‌ను పరిశీలించి వాటిపై చిన్నారుల అవగాహనను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అయినపర్తి భాస్కర్‌కుమార్, ఏఎంవో రెడ్డి రామారావు, ఇన్‌చార్జి హెచ్ఎం విజయ పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి గురై వ్యక్తి మృతి

పెదవేగి : కూచింపూడికి చెందిన దేవరపల్లి ఆంజనేయులు (40) విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. దేవరపల్లి ఆంజనేయులు మోటారు మెకానిక్ పనులు చేస్తాడు. బుధవారం రాత్రి సమయంలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంటి దగ్గర విద్యుత్ మోటారు పనులు చేస్తుండగా ఆంజనేయులు విద్యుదాఘాతానికి గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన అతనిని ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలోనే మృతి చెందాడు. దీనిపై సమాచారం అందిందని, వివరాలు తెలియాల్సి ఉందని పెదవేగి ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు.

ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం సహాయ నిధి



నిడమర్రు: బువ్వనపల్లిలో సీఎం రిలీఫ్ ఫడ్ రూ.5 లక్షల చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



పెదవేగి : పనస వెంకయ్య కుటుంబానికి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

నిడమర్రు: ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ఉంగుటూరు నియోజకవర్గానికి సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 1,131 మందికి రూ.6.33 కోట్లు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే వాసుబాబు తెలిపారు. బుధవారం రాత్రి బువ్వనపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నాలుగు మండలాలకు చెందిన లబ్ధిదారులకు పంపిణీ చేసారు. నాలుగు మండలాలకు చెందిన 40 మంది సీఎం రిలీ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సుమారు రూ. 50 లక్షలు చెక్కులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అర్ధవరం రాము, మండల కన్వీనర్ దండు రాము, గణపవరం టౌన్ అధ్యక్షుడు రొంగల శ్రీను తదితరులున్నారు

జనం మెచ్చిన నేత సీఎం జగన్

పెదవేగి : జనం మెచ్చిన నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు చిట్టిబొమ్మ జగదీష్ చెప్పారు. పెదవేగి వీరంపాలెంలో పనస వెంకయ్య చనిపోయి మూడేళ్లు అవుతుందని, ఆయన చికిత్స కోసం హైదరాబాద్ హాస్పిటల్‌లో ఉన్నప్పుడు కుటుంబ సభ్యులు రూ.4,30,000 అప్పులు చేసి ఖర్చు చేశారని తెలిపారు. అయినా వెంకయ్య చనిపోవడంతో కుటుంబ పరిస్థితిని చూసిన వీరంపాలెం వైఎస్సార్ సీపీ యువత అంతా బాధిత కుటుంబానికి అండగా ఉండి విషయాన్ని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారు. బుధవారం బాధిత కుటుంబానికి రూ.4 లక్షల చెక్కు మంజూరవడంతో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి వారికి బుధవారం అందించారు. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరంపాలెం గ్రామ నాయకులు, యువత పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీ



శ్రీరామవరంలో జగనన్న ఇళ్ల పట్టాలు అందజేస్తున్న కామిరెడ్డి నాని, తదితరులు

దెందులూరు: జగనన్న గృహ నిర్మాణ పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు, శ్రీరామవరం సర్పంచ్ కామిరెడ్డి నాని అన్నారు. శ్రీరామవరం సచివాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో 54 మంది లబ్ధిదారులకు ఉపసర్పంచ్ కనుమూరి సరస్వతి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అక్కినేని శ్రీనివాసరావుతో కలిసి నాని తదితరులు లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.